




www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

అనుబంధ సంచిక

శనివారం 28, సెప్టెంబర్ 2024 పేజీలు : 4


# 'సీతారామ'తో జిల్లా సస్యశ్యామలం



- పెండింగ్ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి
- యాతాలకుంట టన్నెల్ పనులు శరవేగంగా చేపట్టాలి
- భూసేకరణలో అలసత్వం వహించదు
- సాంకేతిక అనుమతులు సమన్వయంతో పూర్తి చేయాలి
- పాలనాపరమైన అనుమతులలో నిర్లక్ష్యం చేయొద్దు
- నిర్ణిత గడువులోపు నిర్మాణాలన్నీ పూర్తి చేయాలి
- మంత్రులు తుమ్మల, పొంగులేటి, ఉత్తమ్

2లో..

సీతారామ ప్రాజెక్ట్ టన్నెల్ , కాలువల పనులను త్వరితగతిన పూర్తి చేసి పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు, నీటిపారుదల శాఖామంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచనలు మేరకు జల సౌదలో సీతారామ ప్రాజెక్టు పనులపై , నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్, రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి లతో కలిసి మంత్రి తుమ్మల నీటిపారుదల శాఖాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ యాతాలకుంట టన్నెల్ పనులను శరవేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఆగస్ట్ 15 న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఈ ప్రాజెక్ట్ పంప్ హౌజ్ లను ప్రారంభించామని మిగిలిన కాలువలను, టన్నేల్ పనులను యుద్ధ పాతిపదికను పూర్తి చేయాలని సూచించారు. ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ పనులను త్వరితను పూర్తి చేయాలని ఎక్కడ కూడా అలసత్వం వహించొద్దని సూచించారు. అందుకు పాలనా పరమైన అనుమతులలో జాప్యం లేకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. టెండర్ల ప్రక్రియను శరవేగంగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు.

● ఖమ్మం/తల్లాడ (అక్షరంన్యూస్)



మహనీయుల జీవితాల నుంచి

# విలువలు నేర్చుకోవాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్..

**ఖమ్మం/ తల్లాడ (అక్షరంన్యూస్):** మహనీయుల జీవితాల నుంచి వారు పాటించిన విలువలను యువత నేర్చుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకొని స్థానిక లకారం ట్యాంక్ బండ్ వద్ద ఏర్పాటు చేసిన జయంతి వేడుకలలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, డి. మధుసూదన్ నాయక్ లతో కలిసి పాల్గొన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి, చిత్ర పటానికి జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, సమాజంలో ఆశించిన మార్పు

మిగతా2 లో..

# లోప పోషణ నివారణకు చర్యలు తీసుకోవాలి




జిల్లా కలెక్టర్ జితీష్ వి.పాటిల్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ అక్షరం న్యూస్:** జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయం లోని సమావేశం మందిరంలో పర్యవేక్షణతో కూడిన అనుబంధ పోషకాహార కార్యక్రమంపై జిల్లా వైద్య ఆరోగ్య మరియు మహిళా శిశు సంక్షేమ శాఖకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా కలెక్టర్ జితేష్ .వి .పాటిల్ మాట్లాడుతూ జిల్లాలో లోప పోషణ నివారణకి వైద్య శాఖ

మిగతా2 లో..

## నెమలినగర్‌లో సమస్యలు

# విలయతాండవం

- పరిష్కరించడంలో విఫలమవుతున్న మణికొండ మున్సిపల్ అధికారులు
- రోడ్లు, వీధిదీపాలు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం వంటి సమస్యలతో సతమతం అవుతున్న స్థానికులు
- తిష్టవేసిన సమస్యలను పరిష్కరించాలని కోరుతున్న స్థానికులు
- సమస్యలతో సతమతం అవుతున్న ప్రజలను నాయకులు కాని అధికారులు కాని పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు
- ఓట్లు అడగడం లో ఉన్న శ్రద్ధ అభివృద్ధి చేయడంలో లేదా అని స్థానిక ప్రశ్నిస్తున్నారు




2లో..



# చరిత్ర పట్ల విద్యార్థినులకు అవగాహన ఉండాలి

- జెడ్పి సిఇఓ దీక్ష రైనా
- విజ్ఞాన యాత్రలు విద్యార్థులకు ఎంతో ఉపయోగకర: జెడ్పి సిఇఓ

**ఖమ్మం/ తల్లాడ (అక్షరంన్యూస్):** విద్యార్థులకు చరిత్ర పట్ల అవగాహన ఉండాలని, ఇందుకై విజ్ఞాన, విహార యాత్రలు చేపట్టాలని జెడ్పి సిఇఓ దీక్ష రైనా అన్నారు. శుక్రవారం ప్రపంచ పర్యాటక దినోత్సవం పురస్కరించుకుని

మిగతా2 లో..



# వరద బాధితుల పునరావాసానికి ప్రణాళిక బద్ధంగా చర్యలు

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- వరద బాధితులు కోల్పోయిన సర్టిఫికెట్లు త్వరితగతిన అందించేందుకు కార్యాచరణ..
- స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటు ద్వారా ఆర్థిక తోడ్పాటు..
- వరద సహాయక చర్యలపై డియోసెసన్ సోషల్ సర్వీస్ సొసైటీ (డి.ఎస్.ఎస్.ఎస్.కే) ఫాదర్ లతో సమావేశం నిర్వహించిన... జిల్లా కలెక్టర్



**ఖమ్మం/ తల్లాడ సెప్టెంబర్ 27( అక్షరంన్యూస్):** వరద బాధితుల పునరావాసానికి ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ తో కలిసి వరద సహాయక పునరావాస చర్యలపై డియోసెసన్ సోషల్ సర్వీస్ సొసైటీ, ఖమ్మం (డి.ఎస్.ఎస్.ఎస్.కే) ఫాదర్ లతో సమావేశం నిర్వహించారు. ఖమ్మంలో వచ్చిన వరదల నేపథ్యంలో డి.ఎస్.ఎస్.ఎస్.కే సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వరద సహాయక చర్యల వివరాలను కలెక్టర్ కు వివరించారు. వరదల నేపథ్యంలో ఇంకా చేయాల్సిన పనులు, సహాయం ఏదైనా ఉంటే తెలియజేయాలని డి.ఎస్.ఎస్.ఎస్.కే. సొసైటీ కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, వరద ప్రభావిత ప్రాంతాల పునరుద్ధరణకు జిల్లా అధికార యంత్రాంగం, స్వచ్ఛంద సంస్థలు సంయుక్తంగా, వేగవంతంగా పూర్తి చేశాయని అన్నారు. గంటల వ్యవధిలో కుంభవృష్టి వర్షం వల్ల మున్నేరు నదికి గతంలో ఎన్నడూ లేనంతగా భారీగా వరదలు వచ్చాయని, తక్కువ నష్టాలతో అధిగమించామని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం నగరంలో వరదల వల్ల నష్టపోయిన కుటుంబాలను ఆర్థికంగా నిలబెట్టే దిశగా పునరావాస చర్యలు చర్యలు తీసుకుంటామని, దీనికి డి.ఎస్.ఎస్. ఎస్.కే. సొసైటీ సహకారం అవసరమని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం నగరంలో దాదాపు 10 వేలకు పైగా కుటుంబాలకు వరదల వల్ల నష్టం జరిగిందని, ముందస్తుగా బాధితులకు అవసరమైన విద్యా , రెవెన్యూ మొదలగు సర్టిఫికెట్లు అందేలా చర్యలు చేపట్టామని అన్నారు. వరద బాధితులకు ఉపాధి కల్పనకు వివిధ ప్రభుత్వ పథకాలలో ప్రాధాన్యత కల్పిస్తూ స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటు చేస్తామని తెలిపారు. స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటు, చిన్న, చిన్న వ్యాపారాల నిర్వహణ వంటి అంశాలలో వరద బాధితులకు అవసరమైన శిక్షణ కల్పించేందుకు డి.ఎస్.ఎస్.ఎస్.కే. సొసైటీ సహకరించాలని, భవిష్యత్తులో వచ్చే వరదల వల్ల నష్టం జరగకుండా అన్ని చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఖమ్మం డియోసెసన్ సోషల్ సర్వీస్ సొసైటీ డైరెక్టర్ ఫాదర్ సురేష్, ఖమ్మం మేత్రాసన గురువులు ఫాదర్ అమల్, ఫాదర్ సెల్విన్, ఫాదర్ తప్పెట శౌరీ, ఫాదర్ సుధాకర్, ఫాదర్ బత్తుల జయరాజు, ఫాదర్ ఐసక్, ఫాదర్ గోరంట్ల చార్లెస్, మదర్ థెరిస్సా సిస్టర్స్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల జీవితాల నుంచి విలువలు నేర్చుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

కోసం, ప్రతి ఒక్కరి అభివృద్ధి కోసం పాటుపడిన మహనీయులలో కొండా లక్ష్మణ్ బాపూజీ ఒకరని తెలిపారు. వెనుకబడిన ప్రాంతం నుండి వచ్చి కూడా గొప్ప ఆలోచనతో కొండా లక్ష్మణ్ బాపూజీ పని చేశారని అన్నారు. సమాజంలో ఆశించిన మార్పు తీసుకుని రావాలంటే గట్టి ఆలోచన, మంచి మనసు కావాలని అన్నారు. ప్రతి సంవత్సరం మహనీయుల జయంతి వేడుకల నిర్వహణ ద్వారా యువకులు వారి జీవితం నుంచి చాలా నేర్చుకోవాలని అన్నారు. మనం ఆశించిన మార్పు కోసం ఎన్ని కష్టాలు వచ్చినా దృఢంగా ఉండి సాధించాలని చేసి చూపించిన మహనీయులు కొండా లక్ష్మణ్ బాపూజీ అని, తన జీవితంలో క్విట్ ఇండియా పోరాటం, హైదరాబాద్ పోరాటం, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం పోరాడారని, ఇది ఆయన జీవితం నుంచి మనం నేర్చుకోవాల్సిన గొప్ప విషయమని కలెక్టర్ పేర్కొన్నారు. 40 సంవత్సరాల పాటు ఎన్ని కష్టాలు వచ్చినా పోరాటాన్ని కొండా లక్ష్మణ్ బాపూజీ విడిచి పెట్టలేదని, ఆయన జీవితం నుంచి నేటి యువత ఓపికను నేర్చుకోవాలని అన్నారు. జీవితంలో విజయం మనకు ఒక రోజు, రెండు రోజుల్లో రాదని, ఓపికతో కష్టపడి సాధించిన ఫలితాలే శాశ్వతంగా నిలిచిపోతాయని కలెక్టర్ తెలిపారు. మహనీయులు అందించిన విలువలు ప్రతి రోజు స్మరించుకోవాలని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ, ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి వంటి వెనుకబడిన ప్రాంతం నుండి వచ్చిన కొండా లక్ష్మణ్ బాపూజీ చిన్నతనంలోనే తల్లిని కోల్పోయారని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడారని, తాను నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి జీవితాంతం చిత్తశుద్ధితో పోరాటం సాగించారని, ఆ లక్షణాన్ని మనమంతా నేర్చుకోవాలని అన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ మాట్లాడుతూ, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి పాటుపడిన మహనీయులు కొండా లక్ష్మణ్ బాపూజీ అని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమం కోసం తన ఇంటిని, ఆస్తులను ధారాదత్తం చేశారని, ఆ మహనీయుని స్మరించుకోవడం మనందరి అదృష్టమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి, బిసి స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీలత, జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు బొమ్మ రాజేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి చిలకమర్రి శ్రీనివాస బాబు, రాష్ట్ర గౌడ సంఘం అధ్యక్షులు అమరగాని వెంకటేశ్వర్లు, వర్కింగ్ ప్రెసిడెంట్ తాటి శ్రీనివాస్, ఖమ్మం నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు పెండెం జనార్దన్, బండారు శ్రీను, బీసీ సంఘం అధ్యక్షులు పిండిప్రోలు రామ్మూర్తి, ఉద్యోగ విభాగం అధ్యక్షులు రచ్చ శ్రీను, రిటైర్డ్ ఉద్యోగ విభాగం అధ్యక్ష, కార్యదర్శులు సత్యనారాయణ, పిల్లల మర్రి కొండలరావు, జిల్లా కోశాధికారి గుడ్ల వీరభద్రం, జిల్లా ఉపాధ్యక్షులు గుడ్ల శ్రీను, యువజన విభాగం అధ్యక్ష, కార్యదర్శులు టి. సంపత్ కుమార్, చందా వీరభద్రం, మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి ఇందుమూరి సంధ్యారాణి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నెమలినగర్‌లో సమస్యలు విలయతాండవం

**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / అక్షరం న్యూస్ :** మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని నెమలి నగర్ లో సమస్యలు తీవ్ర వేశాయి. పరిష్కరించాల్సిన అధికారులు ప్రజాప్రతినిధులు అటువైపు కన్నెత్తి చూడడం లేదు. దీంతో కాలనీలో ఎక్కడ సమస్యలు అక్కడే ఉన్నాయి. స్థానికంగా రోడ్లు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం, మంచినీరు, బస్తీ దవాకానా, విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ వంటి కనీస మౌలిక సదుపాయాలు లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మున్సిపాలిటీ అభివృద్ధిలో దూసుకెళు_న్నా 11 వ వార్డు నెమలి నగర్ అభివృద్ధిలో వెనుకబడిపోయిందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి వీధిలోను డ్రైనేజీ, మంచినీరు, రోడ్లు, పారిశుద్ధ్యం, విద్యుత్తు వంటి ప్రతి సమస్య ప్రజలను వెంటాడుతుంది. స్థానికంగా 18 బ్లాక్ లలో 432 కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. గత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు 2009 లో జేఎన్ఎన్ యూఆర్ఎం క్వాటర్స్ లో లబ్ధిదారులకు ప్రభుత్వం అందించింది. నీళ్ల సరిపోక కొంతమంది 3 వేల లీటర్ల ట్యాంక్ రూ.5 వేల ఖర్చుపెట్టి కొనుగోలు చేస్తున్నారు. అయితే ఇటీవల జరిగిన ఎన్నికల ముందు గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఈ బిల్డింగ్ల మరమ్మతులకు రూ.కోటి వరకు నిధులు వచ్చినట్లు తెలుస్తుంది. అయితే ఆ నిధులను ఎక్కడ ఎవరు ఖర్చు చేశారో తెలియడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. బస్తీ దవాకాన ఏర్పాటు చేసి సంవత్సరం అయినా ఇప్పటికీ ప్రారంభానికి మాత్రం నోచుకోవడం లేదని స్థానికులు తెలుపుతున్నారు. ఇక డ్రైనేజీ సమస్య చెప్పాల్సిన పనేలేదు. డ్రైనేజీ లైన్ కోసం గత ఐదు సంవత్సరాల క్రితం రోడ్డును తవ్వి వదిలేశారు. ఇప్పటికీ ఆ పనులను పూర్తి చేయకుండా సాగదీస్తున్నారు. డ్రైనేజీ మంచినీటికి తోడుగా విద్యుత్ సమస్య అలాగే ఉందని స్థానికులు ఆవేదన చెందుతున్నారు. విద్యుత్ సమస్య ఉన్నప్పటికీ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు మౌనంగా ఉండడం ఏంటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. గంటపాటు నీటిని విడుదల చేస్తే ఆ నీరు తమ అవసరాలకు సరిపోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలా విద్యుత్, డ్రైనేజీ, రోడ్లు, వీధి దీపాలు, మంచినీటి సమస్యలతో నిత్యం ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు తమ గోడును అర్థం చేసుకొని సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**ఓట్లు అడిగేందుకే ప్రజా ప్రతినిధులు – జేఎన్ ఎన్‌యూఆర్ ఎం కోటర్స్ అధ్యక్షులు రఘు**

ఓట్లు అడగడం లో ఉన్న శ్రద్ధ అభివృద్ధిలో మాత్రం ప్రజా ప్రతినిధులు చూపడం లేదని జేఎన్ ఎన్‌యూఆర్ ఎం కోటర్స్ అధ్యక్షులు రఘు మండిపడ్డారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. స్థానికంగా రోడ్లు, వీధిదీపాలు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం, మంచినీరు వంటి ఏ సమస్యను పరిష్కరించాలన్న ఆలోచన ఎవరికి లేదన్నారు. ఎన్ని ఫిర్యాదులు చేసినా అవి బుట్టదాఖలు అవుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు తీరు మార్చుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

**కలెక్టర్ ఆఫీస్ నుండి ఆదేశాలు రాగానే రోడ్డు పనులు మొదలు పెడతాము – డీఈ దివ్య జ్యోతి**

జేఎన్ ఎన్‌యూఆర్ ఎం క్వాటర్స్ లో నివసిస్తున్న స్థానికులు నీళ్లు సరిపోవడం లేదని తమ దృష్టికి తీసుకురావడంతో కలెక్టర్ కు లెటర్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం ఉన్న కలెక్షన్లు రెగ్యులరైజ్ కోరుతూ మరికొన్ని కలెక్షన్ ఇవ్వాల్సిందిగా కోరుతూ కలెక్టర్‌కు లెటర్ పంపించినట్లు తెలిపారు. కలెక్టర్ ఆఫీస్ నుండి ఆదేశాలు రాగానే రోడ్డు పనులు మొదలు పెడతామని తెలిపారు.

## 'సీతారామ'తో జిల్లా సస్యశ్యామలం

(మొదటి పేజీ తరువాయి)

సాంకేతిక పరమైన అంశాలలో నిర్లక్ష్యం వహించకుండా పరస్పరం సమన్వయంతో అన్ని శాఖలు పనిచేయాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం నిర్ణిత గడువు లోపు ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తి చేయాలన్నారు. రైతాంగానికి ఇచ్చిన మాటకు ప్రభుత్వం కట్టుబడి ఉన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేయడమే తన సీతారామ ప్రాజెక్టు తన చిరకాల స్వప్నం అన్నారు. ప్రాజెక్టుతో జిల్లా రూపురేఖలు మారుతాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వ నీటిపారుదల శాఖ సలహాదారుడు ఆదిత్యాదాస్ నాథ్, ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా ,ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్,ఇ.ఎన్.సి లు అనిల్ కుమార్,నాగేందర్ రావు లతో పాటు సీతారామ ప్రాజెక్ట్ సి.ఇ.శ్రీనివాస రెడ్డి,ఖమ్మం జిల్లా సి.ఇ విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## తాసిల్దార్ పరిశీలన



**ఓదెల/పెద్దపల్లి సెప్టెంబర్ 27(అక్షరం న్యూస్):** ఓదెల మండలంలోని జీలకుంట గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ఆవరణంలో అనేక సంవత్సరాల నుండి గణపతి మరియు దుర్గామాత మండప వెనకాల ఉన్న స్థలంలో ఎలాంటి అనుమతులు లేకుండా పదారి గోడ నిర్మాణం చేసి చేసింది వినాయక దుర్గామాత మండపాల వెనకాల పెద్ద గేటు నిర్మాణం చేసి మండపాల స్థలాన్ని ఆక్రమించుకునే ప్రయత్నం చేస్తున్న అదే గ్రామానికి చెందిన ఆకునూరి రాజయ్య పై స్థానిక గ్రామ కార్యదర్శి నోటీసులు జారీ చేసిన లెక్కచేయకుండా రాత్రికి రాత్రే గోడను నిర్మాణం చేసి వినాయక దుర్గామాత మండప స్థలాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నాడని గ్రామస్తులు స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్ఐ జి అశోక్ రెడ్డికి స్థానిక తహసీల్దారు బి యాకన్నకు దరఖాస్తు చేసుకున్నారు ఫిర్యాదు చేయడంతో ప్రజల ఫిర్యాదు మేరకు ఓదెల తాసిల్దార్ బి యాకన్న ఎంపీఓ షబ్బీర్ స్థానిక ఎస్సై జి అశోక్ రెడ్డితో కలిసి మండల స్థలాన్ని సందర్శించి పరిశీలించారు పరిశీలనకు వచ్చిన అధికారులకు గ్రామస్తులు వినాయక దుర్గామాత నవరాత్రులు జరుపుకునే స్థలాన్ని అన్యాయంగా ఆక్రమించుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని ఒకవేళ వారు నిర్మాణం చేపడితే వారి సర్వే నెంబరు ఏమిటి ఆ భూమి ఎంత ఉంది దానిపై పరిశీలన చేసి ప్రభుత్వ భూమిని కాపాడి భక్తుల మనోభావాలను కాపాడాలని గ్రామస్తులు కోరారు ఈ సందర్భంగా తాసిల్దార్ బి యాకన్న మాట్లాడుతూ దీనిపై విచారణ జరిపి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## లోప పోషణ నివారణకు చర్యలు తీసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)



సమన్వయంతో క్షేత్రస్థాయిలో మెరుగైన సేవలు అందించి పోషణ లోపం లేకుండా చూడాలని అందుకుగాను ప్రతినెల మొదటి వారంలో అంగనవాడి కేంద్ర పరిధిలో నమోదైన గర్భిణీలను, పిల్లల యొక్క ఎత్తు బరువులు త్రుచి వారి యొక్క ఆరోగ్య స్థితిగతిపై వైద్య శాఖ సమన్వయంతో ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని, క్షేత్రస్థాయిలో ఉన్న అంగనవాడి టీచర్లు ఎప్పటికప్పుడు వారి యొక్క ఆరోగ్య పరిస్థితులపై కుటుంబ సభ్యులకు తెలియజేసి సాధారణ స్థితికి వచ్చే వరకు పర్యవేక్షణ చేయాలని, అదేవిధంగా అంగన్వాడీ కేంద్రాలలో పెరటి తోటలు ఏర్పాటు చేసి స్థానికంగా లభించే పౌష్టికాహారాలపై గ్రామస్థాయిలో అవగాహన పెంచి ఆరోగ్య తెలంగాణ నిర్మాణానికి భాగస్వామ్యం కావాలని, విలేజ్ హెల్త్ శానిటేషన్ అండ్ న్యూట్రిషన్ డే రోజు వైద్య శాఖ సమన్వయంతో బరువులు ఎత్తులు క్రమం తప్పకుండా చూసి ఎన్ హెచ్ టి ఎస్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని, గర్భిణీలకు ఎనీమియా వ్యాధి బారిన పడకుండా గర్భవతిగా ఉన్న సమయంలోనే పౌష్టికాహారం పై అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ వేణుగోపాల్ , జిల్లా సంక్షేమ అధికారిని వేల్పుల విజేత, డి ఐ ఓ బాలాజీ, జిల్లాలోని మెడికల్ ఆఫీసర్లు ,సిడిపిఓలు, సూపర్వైజర్లు, పోషణ అభియాన్ సిబ్బంది మరియు ఐటి కోఆర్డినేటర్ పాల్గొనడం జరిగింది.

## చరిత్ర పట్ల విద్యార్థినులకు అవగాహన ఉండాలి..

(మొదటి పేజీ తరువాయి)

నేలకొండపల్లి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులకు విజ్ఞాన యాత్రలో భాగంగా నేలకొండపల్లి బౌద్ధ స్థూపం సందర్శన చేశారు. జిల్లా పర్యాటక అధికారి బి. సుమన్ చక్రవర్తి బౌద్ధ స్థూపం చరిత్ర, దాని విశేషాలు సమగ్రంగా విద్యార్థినులకు వివరించారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న జెడ్పి సిఇఓ చరిత్ర పట్ల అవగాహనతోనే అభివృద్ధి సాకారమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## బివిఆర్ఐటి కాలేజ్ రెండు బస్సులు ఢీ డ్రైవర్ మృతి...



**మెదక్, బ్యూరో, నర్సాపూర్, సెప్టెంబర్ 27( అక్షరం న్యూస్ ):** మెదక్ జిల్లా నర్సాపూర్ క్లాసిక్ గార్డెన్ దగ్గర ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది ఈ సంఘటనలో ఒక బస్సు డ్రైవర్ మృతి చెందగా బస్సులో ఉన్న 20 మంది విద్యార్థులకు తీవ్ర గాయాలు బి వి ఆర్ ఐ టి కి చెందిన కాలేజ్ బస్సులు హైదరాబాద్ నుండి నర్సాపూర్ మీదగా కాలేజీకి బయలుదేరాయి క్లాసిక్ గార్డెన్ సమీపాన రాగానే ఎదురు ఎదురుగా వస్తున్న బస్సులు ఒక్కదానికి ఢీకొన్నాయి ఒక బస్సు కు చెందిన డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందగా మరో డ్రైవర్ త్రివ గాయపడ్డాడు బస్సులో ప్రయాణిస్తున్న విద్యార్థుల కు గాయాలు శత గాత్రులకు వెంటనే ఆసుపత్రి కి తరలించారు. ఈ ప్రమాదంతో సంగారెడ్డి నర్సాపూర్ రహదారి లో భారీ గా ట్రాఫిక్ జామ్ కావడంతో పోలీసులు కళాశాల సిబ్బంది ట్రాఫిక్ సమస్యలను పునర్దించి ప్రమాదం పై పోలీసులు విచారణ చేపట్టారు.

## లింగన్నపేట గ్రామ నూతన గ్రామ అభివృద్ధి కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



**రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట/ సెప్టెంబర్ 27(అక్షరం న్యూస్)** గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామ అభివృద్ధి కమిటీని ఏకగ్రీవగా ఎన్నుకున్నారు విలేజ్ కమిటీ అధ్యక్షులుగా సుద్దాల భూమయ్య, ఉపాధ్యక్షులుగా తంగళ్ళపల్లి ప్రభాకర్ ప్రధాన కార్యదర్శిగా అల్లెపు రమేష్,కోశాధికారి గా లింగం గ్యాలయ్య ను గ్రామస్తులు ఏకగ్రీవంగాఎన్నుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ మాపై నమ్మకం వుంచ్చి నన్ను ఎన్నుకున్నందుకు గ్రామ అభివృద్ధికి ఎల్లవేళల కృషి చేస్తానని గ్రామ అభివృద్ధే నా ప్రధాన ధ్యేయమణి గ్రామంలో అనేక సమస్యలు ఉన్నాయని వాటిని ఒక్కోటిగా పరిష్కరించుకుంటూ గ్రామ ప్రజల సహకారంతో ముందుకు సాగుతామని వెల్లడించారు. ఈ సందర్భంగా నూతన ఎన్నికైన విలేజ్ కమిటీ సభ్యులకు గ్రామస్తులు బోధసు స్వామి. శేరిపల్లి శ్రీనివాస్. జోగు సురేష్ గ్రామస్తులు శుభాకాంక్షలు తెలిపారు

## వేస్ట్ టు వెల్త్ ప్రదర్శనలో గోరంటాలలకు ప్రథమ బహుమతి



**రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట/సెప్టెంబర్ 27(అక్షరం న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా లో నేషనల్ గ్రీన్ కోర్పు పర్యావరణ అటవీ సైన్స్ అండ్ టెక్నాలజీ డిపార్ట్మెంట్ ఆఫ్ తెలంగాణ,"వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఎగ్జిబిషన్. %u+ చీ+జ% పాఠశాల విద్యార్థుల కోసం జిల్లాస్థాయి వేస్ట్ టు వెల్త్ ప్రదర్శన కార్యక్రమం ఈరోజు సిరిసిల్లలోని స్థానిక వెంకంపేట పాఠశాలలో నిర్వహించారు అందులో జడ్పి. హెచ్. ఎస్ గోరింటాల పాఠశాల నుంచి విద్యార్థులు ప్రదర్శించనైనది జిల్లాస్థాయిలో అన్ని ఉన్నత పాఠశాలలు పోటీ ప్రదర్శనలో పాల్గొన్నారు అందులో గంభీరావుపేట మండలంలోని గోరంటాల గ్రామ ఉన్నత పాఠశాల విద్యార్థుల ప్రదర్శనకు ఉత్తమ బహుమతిగా ఎంపిక కాబడినది. ఇట్టి ప్రదర్శనకు 3000 రూపాయలు బహుమతిగా మినిస్టర్ ఆఫ్ ఎన్విరాన్మెంట్ ఇండియన్ గవర్నమెంట్ ద్వారా బహుమతిని గౌ. జిల్లా అదిగారి గారిచే అందించనైనది. ఇట్టి ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు జె మనోహర్ రెడ్డి ఉపాధ్యాయులు పి. బాల్ రెడ్డి. కె. సంధ్య. వి. మాధవిదేవి. యం. రజిత. కె భాగ్య లక్ష్మి. వి అరుణ. ఏస్. ఇందిర. అభినందించారు.

# అగ్నిమాపక సేవలు మరింత విస్తృతం

**- మరో రెండు వాహనాలను ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్**



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / సెప్టెంబర్ 27/ అక్షరం న్యూస్ :** రాజేంద్రనగర్ పరిధిలో అగ్నిమాపక సేవలను మరింత విస్తృతం చేసేందుకు మరో రెండు అగ్నిమాపక వాహానాలను అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అన్నారు. శుక్రవారం రాజేంద్రనగర్ అగ్నిమాపక కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర విపత్తు స్పందన, అగ్నిమాపక సేవల శాఖ నూతన అగ్నిమాపక రెండు వాహనాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో అగ్నిమాపక సేవల శాఖ, పోలీస్ అధికారులు, సిబ్బంది, పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# రోడ్డును కప్పేసిన చెట్లు దారి కనబడక ప్రమాదాలు

**ఓదెల/ పెద్దపల్లి సెప్టెంబర్ 27(అక్షరం న్యూస్)**



ఓదెల నుండి కనగర్తికి వెళ్లే దారి పూర్తిగా చెట్లతో నిండిపోయింది ఇరువైపులా అనేక సర్కారు తుమ్మలు రోడ్డుపైకి వచ్చి వాహనదారులను ఇబ్బంది పెడుతున్నాయి రాత్రి వేళలో అయితే వాహనదారులకు కంటిలో తగిలి ప్రమాదాలు ఏర్పడుతున్నాయి అదేవిధంగా అనేక మూల మార్పులు ఉండటం వల్ల అటు నుండి ఎలాంటి వాహనం వస్తుందో కనపడక ప్రమాదాలు జరుగుతాయని వాహనదారులు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఇదే దారిగుంట మండల కేంద్రానికి అనేక ప్రభుత్వ కార్యాలయంలో పనిచేసే అధికారులు ఈ దారిగుంటనే నిత్యం వందలాది వాహనాలు వెళుతూ ఉంటాయని తమ తమ కార్యాలయాలకు వెళ్లే సమయం ఎక్కువ అవుతున్న తరుణంలో హడావిడిగా వెళ్లడంతో .ఎక్కడ ఎలాంటి ప్రమాదం జరుగుతుందో నని వాహనదారులు భయభ్రాంతులకు లోనవుతున్నారు వెంటనే అధికారులు స్పందించి ఇరువైపులా చెట్లను తొలగించి ప్రయాణికులకు వాహనదారులకు ఎలాంటి ఇబ్బంది కలవకుండా చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

# అర్హత ఉన్న ప్రతివారికీ ఇండ్లు నిర్మించి ఇవ్వాలి



**- సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య డిమాండ్.**

**- ప్రజా పాలనలో సంక్షేమం అందరికీ సమానంగా ఉండాలి.**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ 27 సెప్టెంబర్/ అక్షరం న్యూస్ :** సిపిఎం శాఖ బస్తీల మహాసభలను ఆఫీస్ సెంటర్లో ఘనంగా నిర్వహించారు. ముందు గా పార్టీ జెండా ను సీపీఎం సీనియర్ నాయకులు ఎమ్మెస్ ప్రకాష్ ఆవిష్కరించారు. అమరవీరుల చిత్రపటాలకి కిహెచ్ ప్రసాద్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం శాఖ మహాసభలలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య మాట్లాడుతూ ప్రతీ పెద కుటుంబానికి ఇండ్లు నిర్మించి ఇవ్వాలని, స్థలం ఉన్నవారికి ఐదు లక్షలు రూపాయలు కేటాయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన 10 నెలలు గడుస్తున్నపటికి ఒక్కరికీ కూడా పెద్దవాళ్ళకి ఇండ్లు నిర్మించి ఇవ్వలేదని విమర్శించారు. పెదలు ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకుని తల దాచుకుంటుంటే వారిపై కఠినంగా వ్యవహరిస్తూ, గుడిసెలు కూల్చేసి, అక్రమ కేసులు బనాయించి ఇబ్బందులు పెడుతున్నారు. ఇప్పటికీ పేదలు కోర్టులో చుట్టూ తిరుగుతూ కాళ్ళు అరిగేలా అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యవసర సరుకులు పంపిణీ కూడా అంతంత మాత్రమే చేస్తున్నారన్నారు , పింఛన్లు కూడా ఇవ్వకుండా నెలల తరబడి కాలయాపన చేస్తూ సక్రమంగా ఇవ్వకుండా కాలం నడిపిస్తున్నారని వారు అన్నారు. మహిళలకు బస్సు ప్రయాణం ఉచితం అని ఆ ఒక్కటి చెప్పి, మిగతా సంక్షేమ పథకాలలో పేదలను మాత్రం అనక ఇబ్బందులు గురిచేస్తున్న తీరు పై ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై భవిష్యత్తులో సీపీఎం పార్టీ ఆద్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమలు ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ప్రజా సమస్యలు పరిష్కరించాలంటే పోరాటాలు అనివార్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో... సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్, పట్టణ కమిటీ సభ్యులు డి. వీరన్న, నందిపాటీ రమేష్, కొత్తపల్లి రమేష్ బాబు, మన్నెం జవహార్ రెడ్డి,గడల నరసింహారావు, అన్నవరపు ఇందిరా, పద్మ, రజిత, సలీం, రసూల్ బి, వేణు తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం

**- ముఖ్య అతిథులుగా హాజరైన ఎంపీ సురే ష్ శెట్కార్' ఎమ్మెల్యే మదన్ మోహన్**



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/సెప్టెంబర్ 27/అక్షరం న్యూస్:** ఎల్లారెడ్డి వ్యవసాయ మార్కె ట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీ కారం శుక్రవారం ముత్యపు రాఘవులు ఫం క్షన్ హాలులో అట్టహాసంగా జరిగింది వ్యవ సాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా రజి తవెంకట్ రెడ్డి వైస్ చైర్మన్ గా రాజు తో పా టు డైరెక్టర్లతో జిల్లా మార్కెటింగ్ అధికారిని రమ్యశ్రీ ప్రమాణ స్వీకారం చేయించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎల్లా రెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్ మోహ న్ రావు జహీరాబాద్ ఎంపీ సురేష్ షట్కా ర్ హాజరయ్యారు చైర్ పర్సన్ వైస్ చైర్మన్ తో పాటు డైరెక్టర్లనుశాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారుఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నుకోబడిన డైరెక్టర్లు కంచర్ల శ్రీనివాస్ గుప్తా ముప్పిడి హరినారాయణ గుప్తా అకిడి గంగారెడ్డి గాదె తిరుపతి ను నుగొండ శ్రీనివాస్ మాజీ సొసైటీ చైర్మన్ బొం డ్ల సాయిలుఎల్లారెడ్డికాంగ్రెస్ మండలఅధ్య క్షుడు కురుమ సాయిబాబామాజీ మున్సి పల్ చైర్మన్ కుడుముల సత్యంమాజీ జెడ్పి టిసిలు ఉష గౌడ్ సామెల్ షేక్ గయాజుద్దీ న్ కృష్ణ గౌడ్ సొసైటీ వైస్ చైర్మన్ ప్రశాంత్ గౌడ్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి పట్టణ అ ధ్యక్షుడు వినోద్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ ఉపా ధ్యక్షుడు ఇంతియాజ్ లింగంపేట్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బుర్ర నారాగౌడ్ టీపీ సీసీ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి రఫీ యొద్దిన్ గాంధారి మండల అధ్యక్షుడు మో హన్ నాగిరెడ్డిపేట్ మండల అధ్యక్షుడు శ్రీధ ర్ గౌడ్ లింగంపేట్ మాజీ జెడ్పిటిసి శ్రీలత సంతోష్ రెడ్డి లింగంపేట్ డిసిప్లెన్ కమిటీ అ ధ్యక్షులు వంజరి ఎల్లమయ్య మండల ఉ పాధ్యక్షుడు నారగౌడ్ లింగంపేట్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నగేష్ కాంగ్రెస్ నా యకులు అశోక్ సాజిద్ అరిఫ్ రంజిత్ దేశ్ ముక్ రాజు తదితరులువివిధ మండలాల కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీటీసీలు స ర్పంచులు జడ్పిటిసిలు తదితరులు పాల్గొ న్నారు.

## బీజేఎంసీలో స్వచ్ఛతా హి సేవ 2024



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / సెప్టెంబర్ 27/ అక్షరం న్యూస్ :** స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాన్ని ప్రజలందరి సహకారంతో విజయవంతం చేస్తామని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ శరత్ చంద్ర అన్నారు. శుక్రవారం స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా స్వభావ్ స్వచ్ఛతా, సంస్కార్ స్వచ్ఛతా అనే థీమ్ తో ఖాళీమందిర్ ప్రభుత్వ పాఠశాలలో ఇంటి నుంచి వచ్చే చెత్తను ఎలా వేరుచేయాలో అవగాహన కల్పించారు. తడి చెత్తను గ్రీన్ రంగు డబ్బాలో, పొడి చెత్తను నీలం రంగు డబ్బాలో, హానికర చెత్తను ఎరుపు రంగు డబ్బాలో వేరుచేసి మునిసిపల్ స్వచ్ఛ ఆటోకు అందివ్వాలన్నారు. తడి చెత్తనుంచి ఎరువు తయారు చేస్తున్నామని, పొడి చెత్తను రిసైక్లింగ్ కు పంపిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో 20వ వార్డ్ కార్పొరేటర్ సాగర్ గౌడ్, పాఠశాల హెడ్ మాస్టర్ ప్రహలదరావు, బిల్ కలెక్టర్ పూర్ణ, పర్యావరణ ఇంజనీర్ శ్రవణ్, శానిటరీ జవాన్లు సుభాష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కొండాలక్ష్మణ్ బాపూజీ సేవలు మరువ లేనివి

**- మాజీ ఎమ్మెల్యే: జాజాల సురేందర్**



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/సెప్టెంబర్ 27/అక్షరం న్యూస్:** తెలంగాణ రాష్ట్ర సాధనకు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన సే వలు మరువలేనివనిఎల్లారెడ్డి నియోజక వర్గ మాజీఎమ్మెల్యే జాజాల సురేందర్ అ న్నారు శుక్రవారం హైదరాబాదులోని తెలం గాణ భవన్ లో కొండాలక్ష్మణ్ బాపూజీ 10 9వ జయంతి సందర్భంగా ఆయన చిత్రప టానికి పూలమాలవేసి ఘనంగానివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో ఆయన వెం ట మాజీ ఎమ్మెల్యేలు బీరం హర్షవర్ధన్ రెడ్డి నోముల భగత్ పాల్గొన్నారు.

## వి కేర్ హాస్పిటల్ లో ఉచిత ఫైబ్రో స్కాన్ క్యాంపు

**- రూ.5600 విలుగల ఫ్యాటీ లివర్ ప్రొఫైల్ టెస్టులు కేవలం రూ.500లకే..**




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ 27 సెప్టెంబర్/ అక్షరం న్యూస్:** ఫ్యాటీ లివర్ వ్యాధి సమస్యతో బాధపడేవారి సంఖ్య ప్రస్తుతం అత్యధికంగా పెరిగిపోతోంది. అందుకు కారణాలు అనేకం ఉన్నప్పటికీ ఈ సమస్య వలన మీ లివర్ ఎంత మేరకు డ్యామేజ్ అయ్యింది..!? ఎంత మేరకు భద్రంగా ఉందో? ప్రస్తుతం ఫ్యాటీ లివర్ ఏ స్టేజ్లో ఉందో..? మద్యం, ధూమపానం లాంటి అలవాట్లు ఉన్నవారు.. ఊబకాయం, షుగర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారు లివర్ సమస్య గురించి తెలుసుకోవాలనుకుంటున్నారా..!! అయితే ఈ అవకాశం మీకోసమే తీసుకువచ్చింది మన కొత్తగూడెం ముర్రేడు వాగు బ్రిడ్జి పక్కకే ఉన్న వి-కేర్ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, కార్పొరేట్ వైద్య సేవలు సామాన్యులకు సైతం అందుబాటులో ఉంచాలన్న లక్ష్యంతో నిష్ణాతులైన వైద్య బృందంచే నిర్వహించబడుతున్న ఈ ఆస్పత్రిలో రేపు ఉచితంగా ఫైబ్రో స్కాన్ క్యాంపు నిర్వహించనున్నారు. లివర్ ఆరోగ్యం గురించి తెలుసుకునేందుకు రూ.5600 విలువ గల అత్యాధునిక ఫైబ్రో స్కాన్( లివర్ డ్యామేజ్నీ పసిగట్టే స్కానింగ్) పరీక్ష ఫైబ్రో స్కాన్ అండ్ లివర్ ప్రొఫైల్ కేవలం రూ.500లకే చేయనున్నారు. నిర్లక్ష్యం చేయవద్దు. అప్రమత్తత అవసరం...ఫ్యాటీ లివర్ వ్యాధి అనగా కాలేయ కణాలలో అధిక కొవ్వు చేరడంతో వచ్చే పరిస్థితి. కొవ్వులను జీవక్రియ చేయడంలో కాలేయం కీలక పాత్ర పోషిస్తుంది కాబట్టి కొవ్వు అనేది కాలేయంలో పేరుకుపోవడానికి చాలా అవకాశం ఉంటుంది. ఇది మరింత పెరిగితే రాబోయే ఒకటి నుండి రెండు దశాబ్దాలలో (10-20 సంవత్సరాలలో), సిర్రోసిస్కు దారితీసే కొవ్వు కాలేయ వ్యాధి అనేది హెపటైటిస్ సి, అధిక ఆల్కహాల్ వినియోగం వల్ల అవసరమయ్యే కాలేయ మార్పిడిని కూడా మించిపోతుందని పరిశోధకులు అంచనా వేస్తున్నారు. కొవ్వు పేరుకుపోవడానికి గల కారణం, దాని పరిధిని బట్టి, కొవ్వులలో మార్పులు జరుగుతూ ఉంటాయి. ఇవి తేలికగా తిరిగి తగ్గించ గలిగే స్థాయి నుండి తీవ్రమైన స్థాయి వరకు దారితీస్తాయి, ఈ పరిణామం కొన్ని సందర్భాలలో కోలుకోలేని నష్టంతో పాటు కాలేయ కణాల మరణానికి దారితీస్తుంది. రోగికి ఫ్యాటీ లివర్ (కొవ్వు కాలేయ వ్యాధి) ప్రారంభ దశలో ఉన్నట్లయితే, వారి జీవనశైలిలో కొన్ని మార్పులు చేయడం ద్వారా ఫ్యాటీ లివర్ వ్యాధిని నివారించవచ్చు లేదా తగ్గించవచ్చు. ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోండి..రూ.3000 విలువ గల ఫైబ్రో స్కాన్, రూ.600 విలువ గల హెచ్బిఏ1సి, రూ.200 విలువ గల సీరమ్ యూరిస్ యాసిడ్, రూ.100 విలువ గల ర్యాండమ్ బ్లడ్ షుగర్, రూ.600 విలువ గల లివర్ ఫంక్షన్ టెస్ట్, రూ.600 విలువ గల లిపిడ్ ప్రొఫైల్ టెస్టులు మొత్తం రూ.5600 కాగా, ఈటెస్టులన్నీ కేవలం రూ.500లకు మాత్రమే చేస్తున్నామని, లివర్ ఆరోగ్యం గురించి తెలుసుకునేందుకు కొత్తగూడెం ముర్రేడు వాగు బ్రిడ్జి పక్కనే ఉన్న వి-కేర్ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ భద్రాద్రి కొత్తగూడం జిల్లా వాసులకు సువర్ణ అవకాశంగా ఈ క్యాంపు ఏర్పాటు చేశామని నిర్వహకులు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/ ( అక్షరం న్యూస్), సెప్టెంబర్ 27:** మండలంలోని నిడి గొండ వాగు నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను పట్టుకొని శుక్రవారం సీజ్ చేసినట్లు ఎస్ఐ డి. నరేష్ తెలిపారు. అక్రమంగా ఇసుక తరలిస్తున్న మండల కేంద్రానికి చెందిన గండికోట రాజశేఖర్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై నరేష్ తెలిపారు.

## నూతన ఎస్సైగా శివకుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసిన బీఆర్ఎస్ నాయకులు



**రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట/సెప్టెంబర్27(అక్షరం న్యూస్):** గంభీరావు పేట పోలీసుస్టేషన సబ్ఇన్సపెక్టర్గా బాధ్యతలు.చేపట్టిన ఎస్సై శివకుమార్ ను కొత్తపల్లి గ్రామ బిఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి సలీం.జోగు రాజయ్య.చింతల సంజీవ్.పొన్నాల వెంకటేష్ గౌడ్ ఉన్నారు .

## తెలంగాణ పోరాట యోధుడు కొండ లక్ష్మణ్ బాబు వెంకటేశ్వర్లు



**ఓదెల/ పెద్దపల్లి సెప్టెంబర్ 26(అక్షరం న్యూస్):** ఓదెల గ్రామంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాబు జి 109వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కొండ లక్ష్మణ్ బాబుజి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా పద్మశాలి సంఘం అధ్యక్షులు ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కొండ లక్ష్మణ్ బాబుజి తెలంగాణ కోసం నిబంధతో పనిచేసే తన జీవితాన్ని అంకితం చేశాడని బడుగు బలహీన వర్గాల స్ఫూర్తిదాత అని అన్నారు. పద్మశాలి సంఘం అధ్యక్షులు ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శి మెరుగు సారంగం మెరుగు భీష్మ చారి కె వెంకటేశ్వర్లు క్యాతం మల్లేశం క్యాతం రాజేంద్రప్రసాద్ క్యాతం శ్రీనివాస్ తుమ్మ మధుకర్ తిరుపతి సత్యం సింగర్ రాజేందర్ జగదీశ్వర్, పలువురు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం: మందులు పంపిణీ



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/సెప్టెంబర్ 27/అక్షరంన్యూస్:**పట్టణకేంద్రంలోని మునిసి పల్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం ఫ్రైడే డ్రైడే లో భాగంగా ఉచిత వైద్య శిబి రాన్ని నిర్వహించారు మత్తమాల పిహెచ్ సి డాక్టర్ శరత్ కుమార్ ఆధ్వర్యంలో మెప్మా సిబ్బందితో పాటు మున్సిపల్ కార్మికులకు వైద్య పరీక్షలను నిర్వహించి మందులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా మునిసిప ల్ కమిషనర్ శ్రీహరిరాజు మాట్లాడుతూ కా ర్మికులఆరోగ్యం ప్రధానమని కార్మికులు బా గుంటేనే పారిశుద్ధం మెరుగవుతుందనితె లిపారు ఈకార్యక్రమంలో నునుగొండ శ్రీని వాస్ విద్యాసాగర్ ఏఎన్ఎంలు ఆశా వర్క ర్లు మెప్మా సిబ్బంది మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.